## అధ్యాయము 24

# యాజకుల కొరకు సూచనలు మరియు శిక్షార్హమైన ఒక విషయం

24వ అధ్యాయము పుస్తకము యొక్క ఒక “వివిధమైన” భాగముగా ఆలోచించవచ్చు. మొదట ఇది గుడారము యొక్క పరిశుద్ధ స్థలములో కనుగొనబడు వస్తువులతో వ్యవహారిస్తుంది: దీపము మరియు బల్లమీద పండ్రెండు భక్ష్యములు. అప్పుడు అది దైవదూషణ యొక్క ఒక సందర్భమును అది దానితో ఎలా వ్యవహారిస్తుంది అనే దానిని వర్ణిస్తుంది. ఆ పాపమునకు శిక్షకు సంబంధించిన సూచనలతో, వాక్యము మనుష్యునికి జంతువుకు ఏమి గాయాలు చేయవలెనో వాక్యము స్పష్టము చేస్తుంది. అధ్యాయము యొక్క ఆ భాగము హెబ్రీ గ్రంథము యొక్క మొదటి ఐదు పుస్తకాల్లో ఉన్న గుర్తించుకొనదగిన పదములు “కంటికి కన్ను” కనబడు మూడు స్థలాలలో ఇది ఒకటి.

ఈ అధ్యాయము యొక్క పదములు దేవుని యొద్ద నుండి వచ్చాయి గనుక, అవి ముందు వెనుక వచ్చు వాక్యమునకు ఎలా సంబంధము కలిగియుండునో అర్థము చేసికొనుట అవసరము లేదు. అయినప్పటికీ, వాక్యము యొక్క సంబంధమును మిగిలిన పుస్తకముతో చూచుట పాఠకునికి అది కలిగియున్న సత్యములను మంచిగా అర్థము చేసికొనుటకు అభినందించుటకు సహాయపడవచ్చు. అందువలన, ఒకవేళ, ఈ అధ్యాయము యొక్క ఆజ్ఞలు మిగిలిన పుస్తకమంతటికి సంబంధం కలిగియుండడం, ఎలా అని అడుగుట సరియైనది.

ఈ ప్రశ్నకు ఒక సాధ్యమైన సమాధానము ఏదనగా ఆ పుస్తకము, తరచూ సూచించునట్లుగా, “యాజకుల కొరకు ఒక చేతిపుస్తకము.” ఒకవేళ యాజకులు ఈ చేతి పుస్తకమును వారిని వారి పనిలో సూచనలిచ్చుటకు వాడితే, వారు దాదాపు ప్రతి రకమైన బలి, దాదాపు ప్రతి రకమైన పండుగ, దాదాపు పరిశుద్ధ దేవాలయము యొక్క ప్రతి భాగము యొక్క నియమాలను అధ్యాయము 1 నుండి 23 వరకు మొదటి భాగములో కనుగొంటారు. (అధ్యాయము 25 రెండు పరిశుద్ధ సమయాలైన, విశ్రాంతి సంవత్సరము మరియు సునాద సంవత్సరము గూర్చి మరింత సమాచారము కలిగియుంటుంది.) అయితే, లేవీయకాండములో ఇప్పటివరకు, పరిశుద్ధ స్థలములో రెండు సామాగ్రిని గూర్చి ఏమియు చెప్పబడలేదు. లేవీయకాండము 24:1-9 ఆ ఖాళీని పూరిస్తుంది. ఈ విభాగము యాజకుడు పర్ణశాలలో రెండు వస్తువుల గూర్చి

ఇంకను ఏమి తెలిసికొనవలెనో తన "చేతి పుస్తకమును" కనుగొని నేర్చుకొనుటకు ఇది సాధ్యపరచినది.[1]

అయితే ఈ అధ్యాయము ఎందుకు దైవదూషణ దానికి జతకలిగియున్న ఆజ్ఞలు యొక్క సందర్భము గూర్చి ఎందుకు చేర్చబడినది? సరియైన సమాధానము ఏదనగా ఈ చారిత్రాత్మకమైన సంఘటన బహుశా ఈ అధ్యాయములో ఇవ్వబడిన ప్రత్యక్షతలు కనుగొనబడిన అదే సమయములో జరిగియుండవచ్చు.[2] ఆ సందర్భము వెంటనే వ్యవహరించవలసిన అవసరమున్నది. ప్రజలు వారు దైవదూషణ చేసినవానిని చంపబోవుచున్నారని దేవుని నుండి నేర్చికొనిన తరువాత, ఒక ప్రధాన నేరము కలిగియున్నది ఏది మరియు ప్రధానం కాని సందర్భాలు ఎలా జరిగించాలి అనేది వారు ఖచ్చితముగా అర్థము చేసికొను అవసరతను యెహోవా చూశాడు. బహుశా, దానికి తోడు, లేవీయకాండములో ఇప్పటి వరకు కనుగొనబడిన ఆజ్ఞలకు సరిపడే ఒక ముగింపు వలె ఈ సందర్భము పనిచేసినది. దేవుని యొక్క పరిశుద్ధత గౌరవించబడాలని ఇది ఉద్ఘాటించినది. ఆయన పరిశుద్ధ నామమును కించపరస్తూ ఆయనకు వ్యతిరేకముగా మాటలాడుట అంగీకరింపబడదు; ఇది దేవుని యొక్క పరిశుద్ధత తిరస్కరించిన ఎవనికైన మరణమునకు ఫలితమిస్తుంది.

## పర్ణశాల కొరకు యాజకత్వ బాధ్యతలు (24:1-9)

### పరిశుద్ధ మందిరము యొక్క దీపము (24:1-4)

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [2]దీపము నిత్యము వెలుగుచుండునట్లు ప్రదీపము కొరకు దంచి తీసిన అచ్చమైన ఒలీవ నూనెను తేవలెనని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించుము. [3]ప్రత్యక్షపు గుడారములో శాసనముల అడ్డ తెరకు వెలుపల అహరోను సాయంకాలము మొదలుకొని ఉదయమువరకు అది వెలుగునట్లుగా యెహోవా సన్నిధిని దాని చక్కపరచవలెను. ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ. [4]అతడు నిర్మలమైన దీపవృక్షము మీద ప్రదీపములను యెహోవా సన్నిధిని నిత్యము చక్కపరచవలెను.**

పర్ణశాల యొక పరిశుద్ధ స్థలము లోపల బంగారు దీపవృక్షము ఉన్నది (నిర్గమ. 25:31-40). దీపవృక్షము పైన దీపములు వెలుగుచుండు బాధ్యత దేవుడు ప్రజలు యాజకులు ఇరువురిపై ఉంచాడు. దీపము లేక ప్రదీపము పరిగణనలోకి తీసుకొని రెండుసార్లు ఏకవచనంగా ("దీపము," "ప్రదీపము"; 24:2) బహువచనములో ఒకసారి చెప్పబడినది ("దీపములు"; 24:4). దీపవృక్షము ఏడు దీపములు కలిగియున్నట్లుగా నున్న ముందు వర్ణనను ఇది అంగీకరిస్తుంది. అందువలన ఇది ఒక వస్తువుగా (ఒక దీపవృక్షము) లేక ఏడు వస్తువులనుగా (ఏడు దీపములు) చూడవచ్చు.

**వచనములు 1-4. యెహోవా** నుండి **మోషేకు** వర్తమానము (24:1) **దీపము నిత్యము వెలుగుచుండునట్లు ప్రదీపము కొరకు నూనె** పరిశుద్ధ మందిరమునకు తీసికొనువచ్చు బాధ్యత ప్రజలదని ఆజ్ఞాపించియున్నాడు (నిర్గమ. 27:20

చూడుము). “ప్రదీపము” అనే పదము (מָאוֹר, *మయోర్*) “తేజస్సు”గా, మరియు “వెలుగుచుండు” (עָלָה, *అలాహ్*) అక్షరాల అర్ధము “ఆరోహించు.” నియమము అలాగే దీపమునకు ఏ నూనెయైన సరిపడదని సూచించినది; ప్రజలు తీసుకొనివచ్చిన నూనె **దంచిన అచ్చమైన ఒలీవ నూనె** నుండి తయారుచేసినది (24:2). ఇంకా, దీపము **నిత్యము**, ప్రతి రాత్రి, **సాయంత్రం నుండి ఉదయము** వరకు వెలుగుచుండునట్లు సరిపడినంత వారు ఉంచుకోవాలి.

దీపమును వెలిగించుట దానిని వెలుగుచుండునట్లు ఉంచుట యాజకుల యొక్క బాధ్యత. యెహోవా ఆయన మాటలాడుచున్న దీపము గూర్చి పేర్కొన్నాడు: అది **శాసనముల అడ్డ తెరకు వెలుపల** (పరిశుద్ధ స్థలములో) **ప్రత్యక్ష గుడారములో** (పర్ణశాల)లో ఉన్నది (24:3).

దీపము సరియైన విధానంలో వెలుగుచుండు పని **ప్రదీపములను నిత్యము చక్కపరచవలెను** అని వర్ణించబడినది (24:4). ఈ పని ప్రధాన యాజకుడైన **అహరోను** మీద ఉంచబడినది (24:3). ప్రధాన యాజకుడు తానే ఈ దీపము ప్రతి రాత్రి వెలిగించబడినది అని ఖచ్చితముగా చూచుకొనుచుండగా, “అహరోను” యాజకత్వము కొరకు ఇక్కడ నిలచియుండుట మరింత ఎక్కువగా కనబడుతుంది. నిర్గమకాండము 27:21 ప్రకారం, దీపములు వెలుగుచుండునట్లు చూచుకొనుటకు యాజకులు బాధ్యులు. ప్రధాన యాజకుడు, దానిని వ్యక్తిగతంగా చేయనవసరం లేకపోయినా, అది చేయబడినది అని చూచుటకు బాధ్యత కలిగియుండవచ్చు.

దీపమునకు సంబంధించిన శాసనము అప్పటి నుండి ఇశ్రాయేలీయుల ఉనికి ఉన్నంతవరకు పాటించాలని దేవుడు ఉద్ఘాటించాడు. ఇది వారి **తరతరములకు ఒక నిత్యమైన కట్టడ** (24:3).

## పరిశుద్ధ స్థలములో బల్లమీద భక్ష్యము (24:5-9)

**5నీవు గోధుమలపిండిని తీసికొని దానితో పండ్రెండు భక్ష్యములను వండవలెను.
ఒక్కొక్క భక్ష్యమున సేరు సేరు పిండి యుండవలెను. 6యెహోవా సన్నిధిని నిర్మలమైన
బల్లమీద ఆరేసి భక్ష్యములు గల రెండు దొంతులుగా వాటిని ఉంచవలెను. 7ఒక్కొక్క
దొంతిమీద స్వచ్ఛమైన సాంబ్రాణి ఉంచవలెను. అది యెహోవా యెదుట మీ
ఆహారమునకు జ్ఞాపకార్థమైన హోమముగా ఉండును. 8యాజకుడు ప్రతి విశ్రాంతి
దినమున నిత్య నిబంధననుబట్టి ఇశ్రాయేలీయుల యొద్ద దాని తీసికొని నిత్యము
యెహోవా సన్నిధిని చక్కపరచవలెను. 9అది అహరోనుకును అతని సంతతివారికి
ఉండవలెను. వారు పరిశుద్ధస్థలములో దాని తినవలెను. నిత్యమైన కట్టడ చొప్పున
యెహోవాకు చేయు హోమములలో అది అతి పరిశుద్ధము.**

పరిశుద్ధ స్థలములో బల్లమీద ఉంచబడిన “సన్నిధి రొట్టెల”కు సంబంధించి యాజకుల యొక్క బాధ్యతలు అధికృతలు యెహోవా తరువాత వర్ణించాడు.[3]

**వచనములు 5-9.** పరిశుద్ధ మందిరములో బల్లమీద నున్న భక్ష్యము గూర్చి దేవుని యొక్క సూచనలు స్పష్టము. (1) **పండ్రెండు భక్ష్యములు** లేక రొట్టెలను

**గోధుమపిండి** నుండి చేయాలి, ఒక్కొక్క భక్ష్యము **సేరు సేరు పిండి** యుండవలెను (24:5). (2) ఇవి **ఆరేసి** భక్ష్యములు గల **రెండు దొంతులుగా** (లేక నాలగు గల రెండు దొంతలు), ఒక్కొక్కటి **నిర్మలమైన బల్లమీద** (24:6) ఉంచాలి. (3) **స్వచ్ఛమైన సాంబ్రాణి** భక్ష్యము మీద ఉంచాలి. ఇది **ఒక జ్ఞాపకార్థ హోమముగా** పిలువబడి **యెహోవా యెదుట ఒక హోమముగా** మారుతుంది (24:7). బల్లమీద నుండి భక్ష్యము తీసివేయ బడినప్పుడు, స్వచ్ఛమైన సాంబ్రాణి దహనబలియొక్క బలిపీఠము మీద ఉంచబడి దేవునికి ఒక హోమముగా వెలిగించబడుతుంది (2:2 చూడుము) (4) **ప్రతి విశ్రాంతి దినమున** పాత భక్ష్యము స్థానములో నూతన భక్ష్యము బల్లమీద ఉంచబడుతుంది. (5) భక్ష్యమునకు సంబంధించిన నియమాలు **నిత్యము**, దేవునికి ఆయన ప్రజలకు మధ్య **నిత్యమైన నిబంధన** యొక్క భాగముగా ఆచరించాలి (24:8). (6) ప్రతి విశ్రాంతి దినమున బల్లమీద నుండి తొలగించబడిన భక్ష్యము, యాజకులుగా పనిచేసినందుకుగాను వారి భాగముగా **అహరోనుకు అతని కుమారులకు** ఇవ్వబడుతుంది. అది **అతి పరిశుద్ధము**గా గుర్తించబడుతుంది; కేవలం యాజకులు (వారి కుటుంబము కాదు) **దానిని భుజించగలరు**, వారు ఆలాగు **ఒక పరిశుద్ధస్థలములో** చేయాలి (24:9).

## దైవదూషణకు వ్యతిరేకంగా కాచుకొనుట (24:10-23)

### దైవదూషణ వలన చేసిన పాపము (24:10-12)

**10ఇశ్రాయేలీయురాలగు ఒక స్త్రీకిని ఐగుప్తీయుడగు ఒక పురుషునికిని పుట్టినవాడొకడు ఇశ్రాయేలీయుల మధ్యకు వచ్చెను. 11ఆ ఇశ్రాయేలీయురాలి కుమారునికిని ఒక ఇశ్రాయేలీయునికిని పాళెములో పోరుపడగా ఆ ఇశ్రాయేలీయురాలి కుమారుడు యెహోవా నామమును దూషించి శపింపగా జనులు మోషే యొద్దకు వాని తీసి కొనివచ్చిరి. వాని తల్లిపేరు షెలోమీతు; ఆమె దాను గోత్రికుడైన దిబ్రీ కుమార్తె 12యెహోవా యేమి సెలవిచ్చునో తెలిసికొనువరకు వానిని కావలిలో ఉంచిరి.**

ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ మందిరము నియమములు రెండవదైన కేవలం పుస్తకములో రెండు సారాంశ విభాగాల చేత అనుసరింపబడుతుంది. (మరియొకటి 10వ అధ్యాయములో నాదాబు అబీహు సందర్భము గూర్చి.)

**వచనములు 10-12.** కథ త్వరగా ప్రభావితంగా చెప్పబడినది. పాఠకుడు కేవలం ప్రత్యేక వివరాలు మాత్రమే ఇవ్వబడినవని ఊహించగలడు. ఇద్దరు వ్యక్తులు **పాళెములో ఒకనితోఒకడు పోరుపడెను** (24:10). వారి యొక్క అనంగీకారమునకు కారణము ఇవ్వబడలేదు.[5] అలాగే వారి పోరు యొక్క లక్షణము ఇవ్వబడలేదు, అయినప్పటికీ ఒకవేళ వారిద్దరూ ఒక భౌతిక పోరులో ఉన్నట్లు వాక్యము బట్టి అనిపిస్తుంది. వారు పోరు, లేక గొడవలో, ఒక పురుషుడు **యెహోవా నామమును దూషించి శపించెను** (24:11). "నామము" అనేది కేవలం యెహోవా నామమైన, "Yahweh" (יהוה, *యెహోవా*) ను సూచిస్తుంది.

"దూషణ" అనే పదము అర్థమేమిటి? ఆంగ్లములో "దూషణ" అనే పదము ధిక్కారము చూపించు లేక దేవునిపట్ల అగౌరవము అనే శబ్దార్థము కలిగియున్నది. Timothy M. Willis ప్రకారం, "దూషణ"కు ఈ వాక్యములో అనువదింపబడిన హెబ్రీ పదము (נָקַב, *నఖాబ్*) ఎల్లప్పుడు ఒక ప్రతికూల అర్థమును కలిగియుండదు. దానికదే, "ప్రస్తావించు" లేక "ఉచ్చరించు" అనే అర్థము కలిగియుంటుంది (సంఖ్యా. 1:17; 1 దిన. 16:41)"; "ఇక్కడ ఇది ఒక అమర్యాదకరమైన అర్థమును ఇస్తుంది ఎందుకంటె 'శాపము'తో దాని కలయిక ఉన్నది."[6] "శాపము" హెబ్రీ పదము קָלַל (*ఖలాల్*)గా అనువదింపబడినది, దాని అర్థము "చులకనగా గౌరవించు" లేక "ధిక్కారముగా ప్రవర్తించు."[7] నిందగలవారు స్పష్టముగా దేవునికి వ్యతిరేకముగా ఒక శాపమును ఉచ్చరించారు (యోబు 2:9 చూడుము).

దూషణ మరియు శపించుట విన్న ప్రజలు వెంటనే దూషించినవాడు తప్పుచేసాడని తెలిసికొనియున్నారు. పది ఆజ్ఞలలో మూడవది "నీ దేవుడైన యెహోవ నామమును వ్యర్థముగా ఉచ్ఛరింపకూడదు అని చెప్పినది" (నిర్గమ. 20:7), ధర్మశాస్త్రము, "నీవు దేవునిని శపింపకూడదు" అని చెప్పినది (నిర్గమ. 22:28). వారు అలాంటి ఒక పాపము శిక్షించబడాలని తెలిసికొనియున్నారు, ఎందుకంటె మూడవ ఆజ్ఞ యొక్క ముగింపు వారికి తెలుసు: "యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు" (నిర్గమ. 20:7). అయితే, ధర్మశాస్త్రములో దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరించుటకు గల శిక్షను చెప్పలేదు. అందువలన, వారు దూషకుడిని తీసికొని యెహోవా అతడు పొందవలసిన శిక్ష గూర్చి ఏమి సెలవిచ్చేనో తెలిసికొను వరకు **అతనిని కావలిలో ఉంచిరి** (24:12).

స్పష్టముగా, యెహోవా తన ప్రజలకు ధర్మశాస్త్రమును బయలు పరచుటకు ఎన్నుకొనిన ఒక మార్గము: ధర్మశాస్త్రము పేర్కొనని ఒక పరిస్థితి జరిగే వరకు వేచియుండడం. అలాంటి ఒక పరిస్థితి తలెత్తినప్పుడు, ఏమి చేయబడాలి అనే ప్రశ్న మోషే వద్దకు కొనిపోబడుతుంది, మరియు మోషే దానిని దేవుని యొద్దకు తీసికొనివెళ్తాడు. దేవుడు అప్పుడు ఆ ప్రశ్నకు సమాధానమిస్తాడు, ఆయన సమాధానం ఆ సమయము నుండి ఆయన యొక్క ధర్మశాస్త్రములో భాగమవుతుంది.[8] తరువాత వచ్చు ఇదేవిధమైన సందర్భాలకు ఈ సందర్భము పూర్వముగా మారుతుంది. (మరియొక సందర్భములో ధర్మశాస్త్రము ఉల్లంఘించిన ఒకడు యెహోవా చిత్తము తెలియువరకు కావలియుంచబడ్డాడు, సంఖ్యాకాండము 15:32-36 చూడుము. విశ్రమించు దినమైన, విశ్రాంతి దినమున కట్టెలు కూర్చుకొనిన ఒక పురుషుని గూర్చి ఈ ప్రకరణ చెప్పుచున్నది.)[9]

ఈ కథకు సంబంధించి చాలా కొద్ది పదములు ఉపయోగించడం వలన, దూషకుడు గూర్చి ఇవ్వబడిన అల్పముగా కనబడు అనేకమైన వాస్తవాలు ఆశ్చర్యము కలిగించవచ్చు. (1) అతడు **ఇశ్రాయేలీయురాలగు ఒక స్త్రీకిని ఐగుప్తీయుడగు ఒక పురుషునికి పుట్టినవానిగా** గుర్తించబడ్డాడు (24:10), కాని అతని పేరు ఇవ్వబడలేదు. (2) **వాని తల్లి పేరు షెలోమీతు**, (3) **ఆమె దాను గోత్రీకుడైన దిబ్రీ కుమార్తె** (24:11).

ఈ వివరాలు ఎందుకు లిఖించబడ్డాయి? ఒక నమ్మకమైన ఇశ్రాయేలీయురాలైన ఒక స్త్రీ ఇశ్రాయేలీయుడు కాని "ఒక ఐగుప్తీయుని" వివాహము చేసికొనినప్పుడు ఏమి

జరగవచ్చో దానిని గూర్చి ఒక హెచ్చరికగా పనిచేయుటకు ఈ వాక్యము ఉద్దేశించబడియుండవచ్చు. అలాంటి కలయిక యొక్క పిల్లలు దేవుని నామము కొరకు గౌరవము లేకుండా పెరుగుదురు. అందువలన సందేశము ఏమిటంటే, దేవుని ప్రజల మధ్య నివసించుటకు ఇశ్రాయేలీయులు కానివారు ఆహ్వానించబడినప్పటికీ, ఇశ్రాయేలీయులు ఒకవేళ వారు యెహోవాను వారి దేవునిగా హత్తుకొనుటకు అయిష్టముగా ఉంటే వారిని వివాహము చేసికొనకూడదు.[10]

అతని తల్లి పేరు ఉన్నప్పుడు దూషించినవాని పేరు లిఖించబడక పోవడం ముఖ్యము. సంఖ్యాకాండము 15లో దీనికి సమాంతరమైన ఒక సందర్భములో, విశ్రాంతిదినమును ఉల్లంఘించిన వానిని రాళ్లతో కొట్టి చంపబడినప్పుడు, నిందితుల యొక్క పేరు కూడ విస్మరించబడినది బహుశా యెహోవా ఈ నేరస్తులను వారి పేర్లను లిఖించుట ద్వారా భావితరాలకు వారిని ప్రముఖముగా (లేక అల్పులుగా) చేయాలని అనుకోవడం లేదు.[11]

## పాపము కొరకు సూచించబడిన శిక్ష (24:13-16)

**13అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 14- శపించినవానిని పాళెము వెలుపలికి తీసికొనిరమ్ము; వాని శాపవచనమును వినినవారందరు వాని తలమీద తమ చేతులుంచిన తరువాత సర్వసమాజము రాళ్లతో వాని చావ గొట్టవలెను. 15మరియు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - తన దేవుని శపించువాడు తన పాపశిక్షను భరింపవలెను. 16యెహోవా నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను; సర్వసమాజము రాళ్లతో అట్టి వానిని చావ గొట్టవలెను. పరదేశియేగాని స్వదేశియేగాని యెహోవా నామమును దూషించిన యెడల వానికి మరణశిక్ష విధింపవలెను.**

దూషకుడికి ఏమిచేయాలి అనే ప్రజల యొక్క ప్రశ్నకు యెహోవా తన ప్రతినిధియైన మోషే ద్వారా దేవుని తీర్పును ప్రసారం చేస్తూ, యెహోవా త్వరగా స్పందించాడు.

**వచనములు 13, 14. యెహోవా** చేత దూషకుని కొరకు సూచించబడిన శిక్ష రాళ్లతో కొట్టి చంపడం! మొదట నిందుతుల బృందము **పాళెము వెలుపలకి** దానిని అపవిత్రము చేయకుండా ఉండుటకు తీసికొనిరావాలి (అతని మరణము మరియు అపవిత్రమైన శవము వలన). అంతయు జరిగిన తరువాత, "పాళెము" అనగా దేవుడు తన ప్రజల మధ్య నివసించునది (సంఖ్యా. 5:2, 3 చూడుము).

తరువాత, నేరస్థుని శాపవచనాలు **వినిన** ప్రజలు **వారి చేతులను వాని తలమీద ఉంచాలి.** ఈ సంజ్ఞ శపించిన వాని యొక్క నిందను, బాహాటముగా అతనిని సన్నాహకుడిగా గుర్తించి సులువుగా సాక్ష్యమిస్తుంది. అయితే, కొందరు రచయితలు, ఆ చిహ్నాత్మక క్రియకు అదనపు అర్థమును ఆపాదించియున్నారు. ఉదాహరణకు, C. F. Keil and F. Delitzsch, "దూషకుడి తలమీద వారి చేతులు ఉంచుట చేత . . . విన్నవారు లేక సాక్ష్యులు వారు వినిన ఆ శాపవచనమును వారి నుండి తొలగించుకొనియున్నారు, మరియు తిరిగి దూషకుడి తలమీదకు, అతడు దానిని

భరించులాగున, దానిని పంపుచున్నారు" అని వ్రాశారు.[12] Erhard S. Gerstenberger ఒక విభిన్న చిత్రము తీసికొని, ఇలా చెప్పాడు, "నిందింపబడిన వానితో ఈ సన్నిహిత బంధము అతనికి వ్యతిరేకముగా వారి ప్రకటనల యొక్క సత్యము కొరకు వారి స్వంత బాధ్యతను సాక్ష్యమిచ్చుటకు గుర్తుచేయడం." అతడు అలా చెప్పుచు ఒకవేళ ఈ మనుష్యులు సత్యము చెప్పకపోతే, "ఈ శాపము అసత్యముగా సాక్ష్యులకు తిరిగి వెనుకకు రావచ్చు."[13]

చివరగా, **సర్వసమాజము రాళ్లతో వానిని** చావగొట్టవలెను. ఈ తీర్పు క్రియ ద్వారా, వారిమధ్య నుండి కీడు తనిర్మూలించబడుతుంది (ద్వితీ. 17:7 చూడుము).

**వచనములు 15, 16.** పరిస్థితిని పరిగణనలోకి తీసికొని పాపిని శిక్షించుటకు ఏమి చేయాలో సూచించిన తరువాత, ఆ సమయము నుండి అన్వయించబడు సాధారణ నియమములు ఆయన ఇప్పుడే ఒకనికి నిర్ణయించిన సందర్భములలో వలె ఉండునట్లు యెహోవా ఇచ్చియున్నాడు.

15 వచనములో ప్రకటించబడిన సాధారణ నియమము **తన దేవుని శపించువాడు తన పాప శిక్షను భరింపవలెను** (అనగా, చంపబడాలి). అదేవిధంగా, 16వ వచనములో కనుగొనిన సాధారణ నియమం యెహోవా **నామమును** దూషించువాడు ఎవడైనా **మరణశిక్ష నొందవలెను.** ఇది **పరదేశికి స్వదేశియైన** ఇశ్రాయేలీయునికి అన్వయించబడుతుంది.

## ఇతర సందర్భాలలో పొరపాట్ల కొరకు సూచించబడిన శిక్ష (24:17-22)

**17ఎవడైనను ఒకనిని ప్రాణహత్యచేసిన యెడల వానికి మరణశిక్ష విధింపవలెను. 18జంతు ప్రాణహత్య చేసినవాడు ప్రాణమునకు ప్రాణమిచ్చి దాని నష్టము పెట్టుకొనవలెను. 19ఒకడు తన పొరుగువానికి కళంకము కలుగజేసినయెడల వాడు చేసినట్లు వానికి చేయవలెను. 20విరుగగొట్టబడిన దాని విషయములో విరుగగొట్టబడుటయే శిక్ష. కంటికి కన్ను పంటికి పల్లు, చెల్లవలెను. వాడు ఒకనికి కళంకము కలుగజేసి నందున వానికి కళంకము కలుగజేయవలెను. 21జంతువును చావగొట్టినవాడు దాని నష్టము నిచ్చుకొనవలెను. నరహత్య చేసినవానికి మరణశిక్ష విధింపవలెను. 22మీరు పక్షపాతము లేక తీర్పుతీర్చవలెను. మీలోనున్న పరదేశికి మీరు చేసినట్టు మీ స్వదేశికిని చేయవలెను. నేను మీ దేవుడ నైన యెహోవానని వారితో చెప్పుము అనెను.**

శాపవచనము కొరకు సూచించబడిన శిక్ష మరణము కావడం వలన, యెహోవా ఈ సందర్భమును మరణశిక్ష ఎప్పుడు సరియైనది ఎప్పుడు కాదు అనే దానిని స్పష్టము చేయుటకు ఈ సందర్భమును ఒక సాధ్యమైన సమయముగా చూశాడు.

**వచనములు 17-21.** వాక్యము మొదటిగా సాధారణ నియమమును చెప్పుచున్నది:ఎవడైనను మరియొక వ్యక్తిని **ప్రాణహత్యచేసిన**[14] యెడల అది ఒక ప్రధాన నింద మరియు అతనికి మరణశిక్ష విధించాలి (24:17). ధర్మశాస్త్రములో ఇతర ప్రకరణలు మరణశిక్ష హత్యకు భద్రపరచబడినది మరియు ఎవరైనా మరియొకని

ప్రాణమును ముందుగా ఆలోచించకుండ లేక హానికరమైన ఉద్దేశము లేకుండా తీస్తే మరణశిక్ష అన్వయించకూడదు (ఉదాహరణకు, నిర్గమ. 21:12-21 చూడుము).

అప్పుడు, ఈ ఆజ్ఞ అర్థమైనదని సరియైన విధానంలో ఆచరింపబడుచున్నదని నిర్థారించుటకు, యెహోవా మరణ శిక్ష విధింపును పరిమితం చేయు రెండు న్యాయమైన హద్దులను ఉంచాడు. మొదట, ఒక మనుష్యుడు ఒకవేళ **ఒక జంతువును** చంపితే మరణశిక్ష విధింపబడదు.[15] ఒకవేళ అతడు చేస్తే, జంతువు యొక్క యజమానికి ఆ జంతువు యొక్క వెల చెల్లించాలి; కాని అతడు చంపబడకూడదు (24:18). రెండవది, ఒకవేళ ఒక వ్యక్తి మరియొక వ్యక్తికి **కళంకము** కలుగజేసినయెడల మరణ శిక్ష విధించకూడదు.[16] ఒకవేళ అతడు చేస్తే, అతడు శిక్షించబడాలి - లేక నష్టము చెల్లించాలి - ఇతర వ్యక్తిని అతడు గాయపరచినంత వరకు తిరిగి ఇచ్చుకోవాలి (24:19). **కంటికి కన్ను** అనేది శిక్ష (లేక నష్టము) నేరమునకు సరిపడియుండాలి అని చెప్పుటకు ఒక సులువైన విధానము (24:20).

వచనములు 17 నుండి 21 వరకు ఒక chiastic క్రమమును ప్రదర్శిస్తాయి:

A1: ఒక మానవుని చంపినవానికి **మరణశిక్ష విధింపబడాలి** (24:17).

B1: ఒక జంతువుని చంపినవానికి మరణశిక్ష విధింపకూడదు గాని తగిన నష్టము చెల్లిస్తూ **దాని నష్టము పెట్టుకొనవలెను** (24:18).

C: ఒకడు తన పొరుగువానికి కళంకము కలుగజేసిన యెడల అతనికి మరణశిక్ష విధింపకూడదు గాని అతడు కలిగించిన బాధను వాడు చేసినట్లు వానికి చేసి శిక్షించాలి (24:19, 20).

B2: ఒక జంతువును చంపినవాడు **దాని నష్టము నిచ్చుకోవాలి** (24:21).

A2: ఒక మానవుని చంపినవానికి **మరణశిక్ష విధించాలి** (24:21).

ఈ నిర్మాణము బయటి షరతులను అలాగే కేంద్ర అంశమును ఉద్ఘాటించునట్లుగా కనబడుచున్నది. హత్య అనేది ఒక ప్రధాన నేరము, కాని ఎవనికైన కళంకము కలిగించడం కూడ శిక్షించబడవలసిన ఒక నేరము.

"కంటికి కన్ను" అనేది *lex talionis* గా, "సంబంధము యొక్క ఆజ్ఞ" అనే అర్థమునిచ్చు ఒక లాటిన్ పదముగా తెలియబడుతుంది.[17] ఇది నిర్గమకాండము 21:23-25 మరియు ద్వితీయోపదేశాకాండము 19:21లో కూడ కనబడుతుంది. ఈరోజు ప్రముఖ సంప్రదాయంలో, పదబంధం అనేది వ్యక్తిగత కక్ష కొరకు ఒక వెదుకులాటగా మారినది. మరియొక వ్యక్తి చేత నిందించబడిన యొకడు హక్కు కలిగి, లేక అలాగే అభ్యంతరం కలిగి, అతనికి నష్టము కలుగజేసిన వానికి అతడు చేయునట్లుగా చేయడం అనే ఆలోచనను ఇది చెప్పుచున్నది. నష్టము కలుగజేసిన వ్యక్తి చెప్పవచ్చు, "నీవు నన్ను ముఖము మీద కొట్టావు, అందువలన నేను నీ ముఖము మీద కొడతాను"; "నీవు నా ఆస్తికి నష్టము కలుగాజేసావు, అందువలన నేను నీ ఆస్తికి నష్టము కలుగాజేస్తాను"; "నీవు నా కుమార్తెను చంపావు, అందువలన నేను నీ కుమార్తెను చంపబోవుచున్నాను." కొన్నిసార్లు నష్టము కలిగిన బృందము వారికి నష్టము కలుగజేసిన వానికి వాడు చేసినదానికన్నా ఎక్కువగా చేయుటకు నిర్థారించుకొందురు: "నీవు నా చేయి విరుగగొట్టావు, అందువలన నేను చేయి కాలు

మెడ విరుగగొడతాను!"[18] అలాంటి వైఖరుల నుండి అంతఃకలహాలు లేపబడి దశాబ్దాలు వారకు కొనసాగాయి.

"కంటికి కన్ను" నియమమునకు సంబంధించి ఈ వాక్యం యొక్క బోధ అలాంటి వైఖరులకు న్యాయంచేస్తుందా? మోషే ధర్మశాస్త్రము వ్యక్తిగత కక్షను ఆమోదిస్తుందా?[19] అది చేయదు.

> క్రొత్త నిబంధన వలె, పాత నిబంధనలో, బైబిలు ప్రతీకారము దేవునికి చెందినది అని బోధిస్తుంది (ద్వితీ. 32:35; 1 సమూ. [25]:32-35; కీర్తనలు 94:1; సామెతలు 24:29; రోమా. 12:19). ఇంకా, ఇశ్రాయేలీయులు ప్రతీకారము వెదకడం ధర్మశాస్త్రము నిషేధించినది (లేవీ. 19:18) మరియు శత్రువులకు మంచి చేయమని వారికి బోధించినది (నిర్గమ. 23:4, 5; సామెతలు 25:21, 22 చూడుము).[20]

"కంటికి కన్ను" అనే సూత్రము ఒక నిందితుడు ఎలా శిక్షింపబడాలి లేక తన నేరమునకు ఎలా చెల్లించాలి అనేదానిని నిర్ధారించుటకు సూచనలు అందించుట కొరకు ఉద్దేశించబడినది. శిక్ష నేరమునకు తగినట్లుగా ఉండాలి అని కోరబడినది; నిందితుని చేత బాధితునికి చెల్లించిన చెల్లింపు అతనికి జరిగిన పొరపాటునకు సమానముగా ఉండాలి. వ్యక్తిగత కక్ష లేక ప్రతీకారం ఈ వాక్యములో పరిగణించబడలేదు, అలాగే మోషే ధర్మశాస్త్రము చేత అది అనుమతింపబడలేదు.

**వచనము 22.** ఈ శాసనము ఇశ్రాయేలీయులు (**స్వదేశీయులు**) పాటించవలసిన ఆజ్ఞలు ఇశ్రాయేలీయులు కాని వారిమీద (**పరదేశులు**) కూడ ఆపాదించబడియున్నాయని ఇది పునరుద్ఘాటించుచున్నది.[21] అలాగే సమూహం దేవునితో ఒక ప్రత్యేక నింబంధన కలిగియున్నామని అది వారిని చంపుటకు లేక ఇతరులను అపవిత్రతతో కళంకము చేయుటకు అనుమతించునని పేర్కొనరు. ఇదే విధమైన **ప్రమాణము** ఇశ్రాయేలీయులకు పరదేశులకు ఇరువురికి ఆపాదించబడుతుంది. "ప్రమాణము"నకు హెబ్రీ పదము (מִשְׁפָּט, మిష్పాట్) అది ఒక న్యాయ పదము దాని అర్థము అక్షరాల "తీర్పు" లేక "నిర్ణయం." యెహోవా తన మాటలకు ఇలా చెప్పుచు ఉద్ఘాటనను జతచేశాడు, **నేను మీ దేవుడ నైన యెహోవాను**! దీని అర్థము, భాగములో, "నేను చెప్పినది మీరు విని అనుసరించుట శ్రేష్ఠము!"

## శపించినవాని కొరకు శిక్ష బయటకు తీసికొనిరాబడినది (24:23)

**23కాబట్టి మోషే ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పెను - శపించిన వానిని పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో వాని చావగొట్టవలెను, యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టు ఇశ్రాయేలీయులు చేసిరి.**

రెండు వాక్యములు ముందుగానే శపించువాని యొక్క కథ సంబంధం కలిగియున్నవి. ఒకటి అతని పాపము మరియు బంధించడం వర్ణించినది (24:10-12). మరియొకటి న్యాయాధిపతి చేత ఇవ్వబడిన తీర్పుతో వ్యవహరించినది: శపించువాడు నిందితుడు మరియు తప్పక మరణశిక్ష విధించబడాలి (24:13-16). ఈ

కోర్టుగది-విధమైన నాటకం యొక్క చివరి భాగములో, మరణశిక్ష ఎలా విధింపబడాలో యెహోవా వర్ణించాడు.

**వచనము 23. మోషే** ప్రజలకు దేవుని మాటను తెలియజేశాడు, మరియు వారు దేవుడు ఆజ్ఞాపించిన శిక్షను అమలుచేశారు. వారు శపించినవానిని **పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో వానిని చావగొట్టారు.** దాని ఫలితంగా, లేఖనములు వారికి దేవుని యొక్క ఆజ్ఞలు పాటించుచున్న ఘనతను ఇస్తుంది: **యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టు ఇశ్రాయేలీయులు చేసిరి.** ఆయన ఉద్దేశించినట్లుగా దేవుని యొక్క ప్రజలు వారు వారి దీవెనలను ఇతరులతో పంచుకొనినప్పుడు మెచ్చుకొనబడుదురు; ఆయన ఆశించిన క్రమశిక్షణ వారు పాటించినప్పుడు వారు కూడ మెప్పుపొందుదురు.

ఈ అధ్యాయము సరిగ్గా, దేవుని యొక్క పరిశుద్ధతను తెలిసికొనుట ఒప్పుకొనుట యొక్క ప్రాముఖ్యత యొక్క ఒక జ్ఞప్తికి తెస్తూ ముగుస్తుంది. శిక్షింపబడకుండా ఒకరు దేవుని పరిశుద్ధ నామమునకు ఒకవేళ అగౌరవం చూపకుండా ఉంటె, అప్పుడు ఒకరు దేవుడు ఇశ్రాయేలీయులను పాటించమని ఆజ్ఞాపించిన పవిత్రమైన ఆజ్ఞలకు సంప్రదాయాలలో దేనికొరకు అగౌరవం చూపకూడదు.

## అన్వయము

### దీపవృక్షము మరియు భక్ష్యము యొక్క ప్రాముఖ్యత (24:1-9)

దీపవృక్షము భక్ష్యము పరిశుద్ధస్థలములో ఏమి చేయాలని దేవుడు ఉద్దేశించియున్నాడు?

ఒక ఆచరణీయ ప్రామాణికఅంశములో, దీపములు పర్ణశాల యొక్క అంతరభాగానికి వెలుగు ఇస్తాయి. దీపవృక్షము లేకుండా, పరిశుద్ధ స్థలమంతయు కలిసి చీకటిగా ఉంటుంది. దానికితోడు, ఆ దీపము బహుశా ఒక ఆత్మీయ ప్రాముఖ్యత కూడ కలిగియుండవచ్చు. అది "అన్యజనులకు వెలుగు" అనే ఇశ్రాయేలు యొక్క బాధ్యతను సూచించవచ్చు (యెషయా 42:6). కీర్తనాకారుడు చెప్పినట్లుగా బహుశా ఇది దేవుని వాక్యమును ప్రదర్శించుటకు ఉద్దేశించబడియుండవచ్చు, "నా పాదములకు దీపము నా త్రోవకు వెలుగునైయున్నది" (కీర్తనలు 119:105). అయితే, ఆ వెలుగు ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయుల మధ్య దేవుని యొక్క సన్నిధిని తనకుతాను ప్రదర్శించునట్లుగా అన్నట్లు మరింతగా కనబడుతుంది. ఆయనే మొదట ఇలా చెప్పాడు, "వెలుగు కలుగును గాక" (ఆది. 1:3). సంపూర్ణముగా పవిత్రత వెలుగుతో నింపబడిన ఒకడు ఆయన, ఆయనలో చీకటి లేదు.

పరిశుద్ధ స్థలములో బల్లమీదనున్న భక్ష్యము యాజకుల కొరకు ఆహారము అందిస్తుంది, కాని అది కొన్ని ఇతర చిహ్నాత్మక ఉద్దేశాలకు పనిచేయుట కొరకు ఉద్దేశించబడినది. బహుశా, పండ్రెండు భక్ష్యములు పండ్రెండు గోత్రములను సూచిస్తూయుండవచ్చు, మరియు పరిశుద్ధ స్థలములో వాటి యొక్క సన్నిధి ఇశ్రాయేలు ఎల్లప్పుడు దేవుని యొక్క సన్నిధిలో ఉన్నదనే వాస్తవము కొరకు నిలబడుతుంది. దేవుని ప్రజలకు వారు ఎల్లప్పుడు ఆయన సన్నిధిలో ఉన్నారు అని

తెలిసికొనుట ఒక ఆదరణ ఇచ్చు ఆలోచన, కాని అది వారు ఎల్లప్పుడు ఆయన చిత్తము చేయాలి అనే అవసరమును కూడ సూచిస్తుంది. ఆయన అక్కడ ఉన్నాడు - ఆయన దూరముగా లేదు - మరియు ఒకవేళ వారు ఆయనకు అవిధేయత చూపితే ఆయన తెలిసికొంటాడు.

పాత నిబంధన ఆజ్ఞ నూతన నిబంధనను మాదిరిగా చేయుటకు ఉద్దేశించినది (హెబ్రీ. 10:1). ఈ నూతన నిబంధన కాలములో, పర్ణశాల నుండి దీపము భక్ష్యము ఏమి సూచిస్తాయి?

దీపము దేవుని వాక్యము కొరకు నిలబడవచ్చు, అది క్రైస్తవుల కొరకు మార్గమును వెలుగించుట కొనసాగిస్తుంది. బహుశా దీపమును మరింత మంచి అన్వయముగా చూచుట దేవుడైన యేసుక్రీస్తు వలె, ఎవరైతే తండ్రియైన దేవుని స్వరూపములో ఉండి "లోకమునకు వెలుగై" యున్నాడని పేర్కొనబడినవాడు (యోహాను 8:12). ఆ వెలుగుగా, మానవాళికి జ్ఞానముకలిగించి నిత్యజీవమునకు వారికి మార్గము చూపుతాడు.

భక్ష్యము ఒకటికన్నా ఎక్కువ విషయాలను సూచించవచ్చు. అది ఖచ్చితముగా క్రైస్తవులకు యేసు ఆయన "జీవాహారము" అని చెప్పడం జ్ఞప్తికితెస్తుంది (యోహాను 6:35), అది, ఒకవేళ ఒకరు దానిని భుజిస్తే, అతనికి జీవము ఇవ్వబడుతుంది. దానికితోడు, భక్ష్యము వారము వారము మార్చబడి యాజకుల చేత భుజింపబడుతుంది, ఇది ప్రభువు భోజనమునకు స్మృతిగా, క్రైస్తవులు, యెహోవా యొక్క రాజ్యములో యాజకులుగా, ప్రభువు దినమున వారము వారము భుజించుదురు.[22]

## మానవులకు జంతువులకు మధ్యగల వ్యత్యాసము (24:17, 18, 21)

లేవీయకాండము 24లో యెహోవా మానవులకు జంతువులకు మధ్య వ్యత్యాసమును నొక్కిచెప్పాడు. ఒక మానవుని హత్యచేసినందుకు శిక్ష "మరణము"! ఒక జంతువును చంపినందుకు శిక్ష ఒకరు "దాని నష్టము పెట్టుకొనవలెను" (24:17, 18, 21). మరియొక మాటలలో, అతడు జంతువు యొక్క యజమానికి ఆ జంతువు ఎంత ఖరీదైన అతడు చెల్లించాలి. ఒక జంతువును చంపినవానికి మరణ శిక్ష విధింపకూడదు.

అయినా, ఈ వ్యత్యాసము, బైబిలు అంతటియందు కనుగొనబడుతుంది. దేవుడు మానవుని సృజించినప్పుడు, ఆయన అతనిని తన స్వంత స్వరూపములో చేసికొని జీవమున్న ప్రతి ప్రాణి మీద పరిపాలించుటకు తయారుచేశాడు (ఆది. 1:27, 28). మానవుడు మరియు జంతువు మధ్యనున్న ప్రాథమిక వ్యత్యాసము ఏదనగా మానవునికి ఆత్మ ఉంది నిరంతరము జీవిస్తుంది; అదే విషయము జంతువుల గూర్చి చెప్పబడలేదు. సాధారణంగా, మనుష్యుని యొక్క ఆజ్ఞలు దేవుడు మానవులకు ఇతర జీవులకు మధ్య చేసిన వ్యత్యాసమును ప్రతిబింబిస్తాయి. జంతువులను క్రూరముగా చూచుటకు వ్యతిరేకముగా ఆజ్ఞలు ఉన్నాయి, గాని ఏవియు (ఈ రచయిత యొక్క పరిజ్ఞానమునకు) ఒక జంతువును చంపినందుకు మరణ శిక్ష కోరలేదు.

అయినప్పటికీ, ఈ వ్యత్యాసము ఈరోజు ఉద్ఘాటించబడవలసిన అవసరం ఉన్నది. ఒక వైపు, మానవులు తరచుగా తగ్గించబడుచున్నారు. అనేకమంది మానవ జాతి పరిణామ క్రమమును బట్టి మనమిక్కడ ఉన్నామని, ఘనమైన కోతుల కన్నా మనము ఎక్కువ కాదని నమ్ముతారు. ఇంకా, పుట్టని పిల్లల జీవితాలు, వికలాంగులైన వ్యక్తులు, వృద్ధుల జీవితాలు తరచుగా విలువలేనివాటిగా ఆలోచించబడతాయి, ఆ ఫలితముతో కొందరు అలాంటి వ్యక్తులు మరణనించగలరు మరియు మరణించాలి అని నమ్ముతారు.

మరియొక వైపున, జంతువులు తరచుగా అధిక ప్రాధాన్యత ఇవ్వబడతాయి. ప్రజలు కొన్నిసార్లు వారి పెంపుడు జంతువులను ఇతర ప్రజల కన్నా బాగుగా చూచుకొంటారు (మరియు వారి స్వంత కుటుంబములలో ప్రజల కన్నా ఎక్కువగా ఆదరిస్తారు). వారు అధిక మొత్తములో కుక్క ఆహారము లేక పిల్లి ఆహారము మరియు పశువైద్యునికి రుసుముపై ఖర్చుచేయుదురు. ఒకవేళ ఎవరైనా ఒక మానవుని చంపితే, దానిని మరల చేయవద్దని హెచ్చరింపబడి, ముందస్తు పరిశీలనపై అతడు బయటికి రావచ్చు. దీనికి విరుద్ధంగా, ఒకవేళ ఎవరైనా జంతువులపట్ల క్రూరంగా ఉంటె, అతడు ఖైదుకు వెళ్లి మరియు ఒక మానవుని చంపినవానికన్నా ఎక్కువ సమయం అక్కడ గడుపుతాడు.

ఆ విషయం ఏమిటి? మనము జంతువులను క్రూరముగా చూడాలని విషయము కాదు లేక పెంపుడు జంతువులను కలిగియుండకూడదు అని కాదు. అయితే అది మనము బైబిలులో కనుగొనబడు వ్యత్యాసమును తప్పక మనస్సులో ఉంచుకోవాలి: మానవులు అపరిమితముగా జంతువులకన్నా చాలా విలువైనవారు! మనము జంతువులను కొద్దిగా ప్రేమించాలి అనేది విషయం కాదు, గాని మనము మన పొరుగువారిని ఎక్కువగా ప్రేమించాలి అనేది విషయము.

## "కంటికి కన్ను": ప్రతీకారము యొక్క సమస్య (24:20)

24:20లో చెప్పబడిన "కంటికి కన్ను" నియమము ఈరోజు ఎలా అన్వయించబడాలి? వ్యక్తిగత కక్షకు న్యాయముచేస్తూ ఇది అర్థము చేసికొనకూడదు. బైబిలు దేవుని ప్రజలు పగ తీర్చుకొనకూడదు అని బోధించుచున్నది (రోమా. 12:19). "అయినా పొందు" అనే కోరిక ఒక సహజ అసంకల్పిత చర్యగా కనబడుతుంది. అయితే, క్రైస్తవులు, దేవుని చిత్తమునకు లోబడాలి; అనగా పగ అను లోకరీత్య ఆశల యొక్క సంతృప్తిని మనకుమనము తృణీకరించుట చేత ఒక "అసహజ" విధానంలో జీవించుట. క్రైస్తవులు "ఈ లోక మర్యాదను అనుసరించకూడదు" (రోమా. 12:1, 2). పాత నిబంధన (లేవీ. 19:18) మరియు క్రొత్త నిబంధన (రోమా. 12:19; హెబ్రీ. 10:30) మానవ ప్రతీకారము తప్పు అని బోధిస్తాయి.

"కంటికి కన్ను" అనేది పొరపాటు చేసినందుకు చెల్లించ వలసిన అత్యధిక శిక్షగా నిర్దేషించబడినది; అది ఎన్నడు ప్రతీకారం వెదకుట కొరకు ఉద్దేశించబడినది కాదు. ఒకవేళ అక్షరాల పాటిస్తే, "కంటికి కన్ను" అనే న్యాయము ఎన్నడు అంతముగాని హానికరమైన క్రియల వృత్తమునకు దారితీస్తుంది. ఎవరోఒకరు "కంటికి కన్ను, పంటికి

పన్ను" సూత్రము చేత నివసించు వ్యక్తులు ఉన్న ఒక సమాజములో ఆ సమాజము గ్రుడ్డి మరియు పళ్ళులేని ప్రజలతో నింపబడతాయి అని చెప్పాడు.

ఒక వ్యక్తికి పగ తీర్చుకొనుట మంచిది కాదు, అయితే దానికి వ్యతిరేకము - ఒక నిందితుని క్షమించడం - అది భౌతికంగా అదేవిధంగా భావోద్రేకపరంగా ఆరోగ్యకరం. బాధ, పగ, ద్వేషం ఒక కాన్సర్ వలె మారి అది ఒకరి అంతరాత్మను తినివేస్తుంది. అలాంటి భావనలు ఒకరి యొక్క విశ్రాంతిని, నిద్ర, మనశ్శాంతిని దొంగిలించి ఒత్తిడి ఆందోళనను పెంపొందించి, శారీరక వ్యాధికి ఇంకా అలాగే ముందస్తు మరణమునకు దారితీస్తుంది. దీనికి విరుద్ధంగా, - వారు క్షమాపణకు అర్హులైన కాకపోయినా లేక వారు మారుమనస్సు పొందకపోయిన - మనకు నష్టము కలుగజేసినవారిని క్షమించడం సమాధానం తీసికొనివస్తుంది.[23]

"కంటికి కన్ను" అనే నియమము వ్యక్తిగత ప్రతీకారమును సమర్థించుటకు వాడకుండ ఉంటుండగా, దేశము చేత న్యాయము పరిపాలించబడుట కొరకు ఇది ఒక మంచి సూచనలపట్టి. ఒక పౌర శిక్ష నేరమునకు సరిపడాలి.

పాత నిబంధన హత్య వంటి అతి క్రూరమైన నేరముల కొరకు ప్రధాన శిక్షను తప్పనిసరి చేసినది. క్రొత్త నిబంధన "పరిపాలించు అధికారములు" "దేవుని చేత స్థాపింపబడినవి" అని మరియు చెడును శిక్షించుటకు దేవుని చేత ప్రతిష్ఠింపబడినవని చెప్పుచున్నది. అధికారులు "ఊరకయే ఖడ్గము ధరింపరు; అనగా ఖడ్గము "దేవుని పరిచారకుడు, కీడు చేయువానిమీద ఆగ్రహము చూపుటకై ప్రతీకారము చేయును" (రోమా. 13:1-4). బైబిలు క్రైస్తవుల యొక్క వ్యక్తిగత బాధ్యత గూర్చి బోధించిన దానినిగూర్చి, న్యాయము యొక్క ప్రజా పరిపాలన గూర్చి బోధించిన దానితో ప్రజలు తికమక పడకూడదు. చివరికి, నిత్య నరకములో దేవుడు తనకుతానే క్షమించబడని పాపుల మీదకు తీర్పును తీసుకొనివస్తాడు.

---

సూచనలు

[1]పర్ణశాల యొక్క పరిశుద్ధ స్థలము ఉపకరణాల యొక్క మూడు వస్తువులను కలిగియున్నది: దీపవృక్షము, బల్ల, ధూప బలిపీఠం. అతి పరిశుద్ధ స్థలము కేవలం ఒకేఒక వస్తువు, దానిపైన కరుణాపీఠం దానిమీద సాక్ష్యపు మందసమును కలిగియున్నది. ధూప బలిపీఠం గూర్చి లేవీయకాండము పూర్వము చెప్పడానికి ఏదో కలిగియున్నది, అది సాక్ష్యపు మందసము, కరుణా పీఠం; కానీ అది దీపవృక్షము లేక బల్ల గూర్చి ఏమియు చెప్పలేదు. [2]R. K. Harrison శాపవచనము కలిగిన సంఘటన "దేవుడు మోషేకు పరిశుద్ధ తైలము సన్నిధి రొట్టె గూర్చి సూచనలు ఇచ్చిన వెంటనే బహుశా జరిగియుండవచ్చు" (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 220). [3]నిర్గమకాండము 25:23-30 "సన్నిధి రొట్టె" ఉంచవలసిన బల్లను తయారుచేయుట కొరకు సూచనలు కలిగియుంటుంది. ఈ పదము నిర్గమకాండము 35:13; 39:36; మరియు సంఖ్యాకాండము 4:7 వాడబడినది. [4]Gordon J. Wenham భక్ష్యములు చాలా పెద్దవి బల్ల చాలా చిన్నది అందువలన భక్ష్యము రెండు దొంతులుగా పెట్టబడినది, రెండు దొంతిలుగా కాకుండా, అనేక ఆంగ్ల సంస్కరణలలో సూచించినట్లుగా ఉంచబడినది. (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans

Publishing Co., 1979], 310; see Josephus *Antiquities* 3.6.6.) [5]George A. F. Knight తప్పుచేసినవాడు యెహోవా నామమును దేవుడు నిజంగా ఏదైనా ఒక ప్రత్యేక విధానంలో ఇశ్రాయేలుతో ఉన్నాడు మరియు "పరోక్షంగా దేవుని నిబంధన అనేది ఒక చెడు భావన" మరియు సృష్టికర్తయైన దేవుడు, వారితో నివసించునట్లుగా, ఇశ్రాయేలు ప్రజలను ఆయన తన ప్రత్యేక జనాంగముగా ఎన్నుకొనకూడదు, అని వ్యక్తీకరించుట చేత దేవుని నామమును శపించాడు. (George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible [Philadelphia: Westminster Press, 1981], 148.) [6]Timothy M. Willis, *Leviticus*, Abingdon Old Testament Commentaries (Nashville: Abingdon Press, 2009), 205. 24:11లో "శపించు" అనే పదము קָבַב (*qabab*) నుండి వచ్చి, అది నిరంతరము ఒక ప్రతికూల శబ్దార్థము కలిగియుంటుంది (సంఖ్యా. 22:11, 17; 23:8, 11, 13, 25, 27; 24:10; యోబు 3:8; 5:3; సామెతలు 11:26; 24:24). [7]See Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson (Boston: Brill, 2001), 2:1104. [8]Wenham, "ఈ భాగము హెబ్రీ గ్రంథము యొక్క మొదటి ఐదు పుస్తకాల నుండి ఎన్ని సందర్భాలు మొదలైనవి అనేదానిని వివరిస్తుంది. ఒక న్యాయ తీర్పునకు న్యాయస్థానమునకు తీసుకొనిరాబడిన ప్రత్యేక పరిస్థితుల నుండి అవి తలెత్తినవి. ఇవ్వబడిన ఒక కేసులో శిక్ష న్యాయమూర్తులకు భవిష్యత్తులో అదేవిధమైన కేసులు మరల జరిగినప్పుడు ఒక సూచిక వలె భద్రపరచబడినది. ఇక్కడ ఉన్న భద్రపరచబడిన న్యాయవాది నిర్ణయం మోషేది కాదు, దేవునిది అని గమనించాలి" అని చెప్పాడు. (Wenham, 310-11.) [9]రెరెండు ఇతర ప్రత్యేక సందర్భాలలో మోషే దేవుని యొక్క తీర్పు కొరకు అడగవలసి వచ్చినది, దాని కొరకు సంఖ్యాకాండము 9:6-14; 27:1-11 చూడుము. [10]ఇతర పాత నిబంధన ఉదాహరణలు ఈ ఉద్దేశము కొరకు పనిచేసినట్లు కనబడతాయి (ఆది. 6:1, 2; సంఖ్యా. 25:1-9; 1 రాజులు 11:1-13). నిజానికి, ధర్మశాస్త్రము స్పష్టముగా అవిశ్వాసులను వివాహమాడుట నిషేధించినది (నిర్గమ. 34:15, 16; ద్వితీ. 7:3, 4; ఎజ్రా 9; 10; నెహెమ్యా 9; 10; 13 చూడుము).

[11]షెలోమీతు మరియు దిబ్రీ ఇతర కారణముల కొరకు తెలియబడవచ్చు, అందువలన వారి పేర్లు ఇశ్రాయేలీయుల యొక్క అరణ్య ప్రయాణము యొక్క చారిత్రక జ్ఞాపకం యొక్క భాగముగా జతచేసియుండవచ్చు. ఈ సంఘటన అతి తక్కువగా దాను గోత్రము యొక్క సాధారణ నమ్మకత్వమును ప్రదర్శించినది. మరియొక అవకాశము Mary Douglas చేత సూచించబడినది, కథలో పేర్ల యొక్క అర్థాలు క్రియలు పరిణామాలు కలిగియుండునని ఉద్ఘాటించును: "దిబ్రీ మనమడు, షెలోమీతు కుమారుడైన ఒక మనుష్యుడు (పేరు లేకుండా) ఉన్నాడు-ఫిర్యాదు, దాను ఇంటి నుండి-తీర్పు, అతడు యెహోవ నామమును అవమానంగా దూషించాడు . . . మరియు యెహోవా 'అతడు మరణించాలి, అతడు నా నామమును దూషించాడు, అతడు మరణము వరకు దూషించబడాలి' అని చెప్పాడు." (Mary Douglas, *Leviticus as Literature* [Oxford: Oxford University Press, 1999], 207.) [12]C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 454. [13]Erhard S. Gerstenberger, *Leviticus: A Commentary*, trans. Douglas W. Stott, The Old Testament Library (Louisville: Westminster John Knox Press, 1996), 363-64. [14]ఇక్కడ వాడబడిన హెబ్రీ పదము, נָכָה (*nakah*), అక్షరాల అర్థము "బాధించు." [15]పూర్వపు వచనములో వలె, హెబ్రీ పదము 24:18లో "ప్రాణ హత్య" అనే హెబ్రీ పదము అనువదించబడినది దాని అక్షరాల అర్థము "బాధించు." [16]24:19లో "కళంకము కలుగజేసి" అనే దానికి అక్షరాల అతనికి "ఒక మచ్చ ఇవ్వండి" అని అర్థము. [17]Richard N. Soulen, *Handbook of Biblical Criticism*, 2nd ed. (Atlanta: John Knox Press, 1981), 111. [18]కొందరు లెమెకు యొక్క వైఖరి కలిగియుండవచ్చు, అతడు చెప్పాడు, "నన్ను

గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని, నన్ను దెబ్బకొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని. ఏడంతలు ప్రతి దండన కయీను కోసము వచ్చిన యెడల, లెమెకు కోసము డెబ్బది యేడంతలు వచ్చును" (ఆది. 4:23, 24; NRSV). [19]ఒకవేళ మోషే ధర్మశాస్త్రము వ్యక్తిగత పగ ఆమోదము అని బోధించిన కూడ, క్రైస్తవులు ఆ ధర్మశాస్త్రము క్రింద జీవించరు. యేసు తనకు తానే ఒకరు ఈ ప్రకరణము చూపిస్తూ వ్యక్తిగత పగ తీర్చుకొనకూడదు అని బోధించాడు (మత్తయి 5:38-48). [20]Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 356. "కంటికి కన్ను" అనే వాక్యము Roper, 354-57 లో చర్చించబడినది.

[21]ఈ సారాంశము లేవీయకాండములో ఎందుకు ఉంచబడినది అనే ప్రశ్నకు సమాధానము ఇశ్రాయేలీయులు కానివారికి ధర్మశాస్త్రము అన్వయించుట మరియొక సమాధానమును అందిస్తుంది. దూషించువాడు ఒక ఐగుప్తీయుడైన తండ్రిని కలిగియున్నందుకు, ఇశ్రాయేలీయులైన వారికి, అలాగే ఇశ్రాయేలీయులుకాని ప్రజలకు ధర్మశాస్త్రము అన్వయించబడునని అతని విధి ప్రదర్శిస్తుంది. [22]James Burton Coffman, "వారము వారము భక్ష్యము మార్చే ఈ క్లిష్ట లక్షణము . . . అయన రాజ్యములో ప్రభువు బల్ల వద్ద ప్రతి వారం పరిశుద్ధుల యొక్క ప్రభువు భోజనమును సమానముగా సూచిస్తుంది" అని వ్రాశాడు. (James Burton Coffman, *Commentary on Leviticus and Numbers* [Abilene, Tex.: A.C.U. Press, 1987], 220.) [23]క్రొత్త నిబంధనలో క్షమాపణ అవసరమైన ప్రకరణలు ఈ క్రింద ఉన్నవి: మత్తయి 6:12-15; లూకా 23:34; అపొస్తలుల కార్యములు 7:60; ఎఫెసీయులకు 4:32; కొలొస్సయులకు 3:13.